సాక్షి
ఏలూరు
ఆదివారం । 16 । జూన్ । 2024



వాన రాకడ మీ అరచేతిలో
గ్రామస్థాయిలోనే వాతావరణం అంచనాలను వాతావరణ విభాగం అందిస్తోంది. స్మార్ట్‌ఫోన్‌తో సులభంగా వివరాలు తెలుసుకోవచ్చు. 8లో ▸



ప్రభుత్వాలను నిలదీయాలి
ప్రజా అనుకూల విధానాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ పిలుపునిచ్చారు. 8లో ▸

24 నుంచి క్రికెట్ పోటీలు
ఈనెల 24 నుంచి జరిగే అండర్–16 బాలుర అంతర్ జిల్లాల క్రికెట్ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టును శనివారం ఎంపిక చేశారు. 8లో ▸



న్యూస్‌రీల్

మనపై ప్రజలకు నమ్మకం ఉంది
మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్



కైకలూరులో నాయకులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: వైఎస్సార్‌సీపీపై ప్రజలకు పూర్తి నమ్మకం ఉందని మాజీ ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమన్నారు. నియోజకవర్గంలో పార్టీలు, కులాలు చూడకుండా సంక్షేమ పథకాలు అందించామన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ తిరిగి ప్రజల ముందుకు వెళతామన్నారు. ప్రజాసమస్యలపై పోరాడటానికి శ్రేణులంతా సిద్ధంగా ఉండాలన్నారు. కార్యకర్తలందరికీ పూర్తిస్థాయిలో అండగా ఉంటామని చెప్పారు.

జాబ్‌మేళాలో 62 మంది ఎంపిక



జాబ్‌మేళాకు హాజరైన అభ్యర్థులు

ఏలూరు (టూటౌన్): జిల్లా ఉపాధి కల్పనా కార్యాలయం, నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్‌సీఎస్), ఏపీ ప్రభుత్వ యువజన సర్వీసుల శాఖ, సెట్‌వెల్, ఏలూరు సంయుక్త ఆధ్వర్యంలో శనివారం కలెక్టరేట్ ఆవరణలోని సెట్‌వెల్ కార్యాలయంలో జాబ్‌మేళా నిర్వహించారు. స్పందన స్ఫూర్తి ఫైనాన్స్, మోహన్ స్పింటెక్స్, ఎస్‌బీఐ లిఫ్ లిమిటెడ్, సిలికాన్ మొబైల్స్ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. జాబ్‌మేళాకు 205 మంది అభ్యర్థులు హాజరుకాగా 62 మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్టు జిల్లా ఉపాధి అధికారి సి.మధుభూషణరావు, సెట్‌వెల్ సీఈఓ ఎండీహెచ్ మెహరాజ్ తెలిపారు. కార్యక్రమంలో నేషనల్ కెరీర్ సర్వీస్ జిల్లా కో–ఆర్డినేటర్ జి.ప్రవీణ్ కృష్ణ, వి.వరలక్ష్మి, ఈఓ వొకేషనల్ గైడెన్స్ కోర్స్, సెట్‌వెల్ మేనేజర్ పీవీఎస్ సత్యనారాయణ, పర్యవేక్షకులు కేజే కెన్నెడి, పసుపులేటి ప్రసాద్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



ఆర్జావారిగూడెంలో ప్రదర్శన

భీమడోలు: సీజనల్ వ్యాధులపై ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని జిల్లా అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు అన్నారు. గుండుగొలను పీహెచ్‌సీ పరిధిలోని ఆర్జావారిగూడెంలో శనివారం పీహెచ్‌సీ వైద్యాధికారి జాహ్నవి ఆధ్వర్యంలో మలేరియా వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీ, ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రబలే వ్యాధులపై ప్రజలంతా అవగాహన కలిగి ఉండాలన్నారు. నీటి నిల్వల్లో దోమలు వృద్ధి చెందుతాయని, ప్రాణాంతకమైన మలేరియా, డెంగీ, చికున్ గున్యా వంటివి విజృంభించే అవకాశం ఉందన్నారు. సూపర్‌వైజర్ రామకృష్ణ, హెచ్‌వీ షేక్ నవీన్, హెల్త్ అసిస్టెంట్లు రమేష్, మురళీ, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ముసుగులు తొలగుతున్నాయ్





ముసుగులు తొలగించిన దృశ్యాలు

సాక్షి స్పందన

భీమవరం: ఎన్నికల నిబంధనల పేరుతో రాజకీయ నాయకుల విగ్రహాలు, పార్టీ జెండా స్థూపాలకు వేసిన ముసుగులు తొలుగుతున్నాయి. ఈనెల 12న 'సాక్షి'లో 'ముసుగులు తొలగేదెప్పుడో?' శీర్షికన ప్రచురించిన కథనానికి పంచాయతీ అధికారులు, సిబ్బంది స్పందించారు. విగ్రహాల ముసుగులు తొలగిస్తున్నారు. వీరవాసరంలో కమ్యూనిస్ట్ స్థూపం, విస్సాకోడేరు గ్రామంలోని గ్రామ సచివాలయం వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహాలకు ముసుగులు తొలగించారు. అలాగే మిగిలిన ప్రాంతాల్లో కూడా ముసుగులు తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఓటీటీలకు యమ క్రేజ్

నెట్‌ఫ్లిక్స్.. డిస్నీ హాట్‌స్టార్.. అమెజాన్ ప్రైమ్.. ఆహా.. జీ5.. జియో.. సోనీలివ్ ఏదైనా కాని ఐదేళ్ల క్రితం వరకు ఈ ఓటీటీ (ఓవర్ ది టాప్) ప్లాట్‌ఫాంల గురించి తెలిసింది కొద్దిమందికే. అన్ని రంగాలనూ కుదేలుచేసిన కరోనా ఓటీటీకి మాత్రం కాసుల వర్షం కురిపించింది. లాక్‌డౌన్‌తో ఇళ్లకే పరిమితమైన జనానికి ఏకైక వినోద సాధనమైంది. సరికొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు, సీరియళ్లు, వినూత్న కంటెంట్‌తో ఆకర్షించింది. చౌకైన ప్లాన్లు, ఇంటిల్లిపాదీ చూసే వీలుండటంతో అతికొద్ది కాలంలోనే వీటికి జనాదరణ అమాంతం పెరిగింది. భారీ బడ్జెట్ సినిమాలు సైతం నేరుగా ఓటీటీలోకి వస్తున్నాయంటే వీటి క్రేజ్ అర్థం చేసుకోవచ్చు.

ఇంటింటా వినోదం
- ఖర్చు తక్కువ, సౌలభ్యం ఎక్కువ
- కుటుంబంతో కలిసి ఇంటి నుంచే వీక్షించే వెసులుబాటు
- సరికొత్త సినిమాలు, కంటెంట్‌తో ఆకట్టుకుంటున్న ఓటీటీ ప్లాట్‌ఫాంలు
- అన్నివర్గాలకూ అందుబాటులో ప్లాన్‌లు
- స్ట్రీమింగ్ యాప్‌లకు పెరిగిన ఆదరణ
- థియేటర్లకు వెళ్లే వారి సంఖ్య తగ్గుముఖం



సాక్షి, భీమవరం: మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు మంచి వినోద సాధనం సినిమా. ఇంటిల్లిపాది అంతా కలిసి థియేటర్‌కు వెళ్లి ఆనందించేవాళ్లు. ఆధునిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ఐదేళ్ల క్రితం పలు టూరింగ్ టాకీస్‌లు ఏసీ థియేటర్లుగా రూపాంతరం చెందాయి. పశ్చిమగోదావరి జిల్లాలో 45, ఏలూరు జిల్లాలో 31 థియేటర్ల వరకు ఉన్నాయి. పట్టణాల్లో వెండితెర 70 ఎంఎం నుంచి మల్టీప్లెక్స్ స్థాయికి ఎదిగింది. వినోదంతో పాటు షాపింగ్, ఫుడ్ పాయింట్ కేంద్రాలుగా థియేటర్లు మారాయి. కాలక్రమంలో టికెట్, పార్కింగ్, ఇంటర్వెల్ సమయంలో స్నాక్స్, కూల్‌డ్రింక్ ధరలు చూసి కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లాలంటేనే బెంబేలెత్తిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం భార్యాపిల్లలతో సినిమాకు వెళితే సగటు ప్రేక్షకుడికి రూ.1,200 నుంచి రూ.1,500 వరకు ఖర్చవుతోంది. సినిమా హాళ్లలో ధరల మోతతో ఓటీటీలకు జనాదరణ పెరగడం థియేటర్లకు అశనిపాతంలా మారింది.

కరోనాతో పెరిగిన ఆదరణ
ఓటీటీ అంటే కేబుల్ టీవీ, డీటీహెచ్ కనెక్షన్ అవసరం లేకుండా ఇంటర్నెట్ ద్వారా వినోదాన్ని అందించే సాధనం. దీనినే డిజిటల్ స్ట్రీమింగ్ మీడియా సర్వీస్ అని కూడా పిలుస్తారు. ఇందులో సినిమాలతో పాటు వెబ్ సిరీస్, టీవీ కార్యక్రమాలు, సెలబ్రిటీ తదితర షోలు ప్రసారం చేస్తారు. కరోనా సమయంలో ఓటీటీ క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఆ సమయంలో ఓటీటీ ప్లాట్‌ఫాంలే ప్రజలకు వినోద సాధనంగా మారాయి. ఓటీటీ యాప్‌లు స్మార్ట్ టీవీల్లోనే ఇన్‌స్టాలై ఉండటం, తక్కువ ధరలు, సులభ వాయిదాల్లో ఈ టీవీలు లభ్యమవుతుండటంతో అన్నివర్గాల వారు వీటి కొనుగోలుకు మొగ్గు చూపుతున్నారు. ఇప్పుడు చాలా వరకు ఇళ్లల్లో స్మార్ట్ టీవీలే కనిపిస్తున్నాయి. ఏపీ ఫైబర్, ఇతర ప్రైవేట్ ఆపరేటర్లు తక్కువ ప్లాన్‌లలోనే నెట్ సదుపాయం అందిస్తుండటం ఓటీటీకి వరంలా మారింది.

సండే స్పెషల్

ప్లాన్లతో ఆకర్షిస్తూ..
ఓటీటీ ప్లాట్‌ఫాంలు క్వార్టర్, హాఫ్ ఇయర్లీ, ఇయర్లీ పేరిట తక్కువ ధరల సబ్‌స్క్రిప్షన్లతో వినియోగదారులను ఆకర్షిస్తున్నాయి. రీచార్జి ప్లాన్‌ను బట్టి టీవీతో పాటు సెల్‌ఫోన్ ఇతర ఐదు వరకు డివైజ్‌లలో ఆయా యాప్‌లను ఏడాది పాటు చూడొచ్చు. ఇంటర్నెట్ ద్వారా ఓటీటీ పనిచేయడం వలన అంతరాయం లేకుండా ఎప్పుడు కావాలంటే అప్పుడు నచ్చిన కార్యక్రమాలు చూసే వీలుంటుంది. ఎలాంటి ప్రకటనలు లేకుండా సినిమాలు, వెబ్ సిరీస్‌లు చూసే వీలుండటం, కొన్ని ఓటీటీల్లో టీవీ చానెల్స్ ప్రత్యక్ష ప్రసారాలు రావడం వీటికి బాగా కలిసొచ్చింది. సబ్‌స్క్రిప్షన్ ప్లాన్ తీసుకోలేని వారి కోసం ఉచితంగా కొన్ని ఓటీటీలు అందుబాటులో ఉన్నాయి. ఎటువంటి రుసుం లేకుండానే వీటిలో కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లు చూడవచ్చు. అయితే వీటిలో వాణిజ్య ప్రకటనలు అధికంగా ఉంటాయి.

నేరుగా ఓటీటీలోనే..
చిన్న హీరోల నుంచి పెద్ద హీరోల వరకు, చిన్న సినిమాల నుంచి భారీ బడ్జెట్ సినిమాల వరకు కొన్ని నేరుగా ఓటీటీల్లోనే విడుదలవుతుండగా మరికొన్ని వారం పదిరోజుల్లో ఓటీటీలోకి వచ్చేస్తున్నా యి. ప్రతి శుక్రవారం కొత్త సినిమాలు, వెబ్‌సిరీస్‌లతో ఓటీటీలు ఆకట్టుకుంటున్నాయి. అలాగే తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, ఇంగ్లిష్‌తో పాటు చైనీస్, జపాన్, కొరియన్ సినిమాలు, వెబ్‌సిరీస్‌లు స్థానిక భాషల్లో అలరిస్తున్నాయి.

థియేటర్లు వెలవెల
ఓటీటీలకు ఆదరణ పెరగడంతో సినిమా థియేటర్లకు వచ్చే వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. కొత్త సినిమాలు విడుదలైన సందర్భంలో ఒకటి రెండు రోజుల సందడి మినహా తర్వాత థియేటర్లు ఖాళీ అయిపోతున్నాయి. ఒకసారి కుటుంబంతో థియేటర్‌కు వెళ్లి ఒక సినిమా చూడటానికి అయిన ఖర్చుతో ఒకటి, రెండు ఓటీటీలను ఏడాదంతా చూడవచ్చు. దీంతో నిర్వహణ ఖర్చులు కూడా రావడం లేదని, నష్టాల్లో నడుపుతున్నామని థియేటర్ యజమానులు అంటున్నారు.

సెల్‌ఫోన్‌లోనే చూస్తున్నాం



గతంలో సెలవు రోజుల్లో థియేటర్‌కు వెళ్లి సినిమాలు చూసేవాళ్లం. ఇప్పుడు ఓటీటీలోనే తక్కువ ఖర్చుతో కొత్త సినిమాలు, వెబ్ సిరీస్‌లు సెల్‌ఫోన్‌లోనే చూసే వీలు కలిగింది. థియేటర్‌కు వెళ్లి చూడాలంటే చాలా ఖర్చయ్యేది. ఇప్పుడు తక్కువ ఖర్చుతో ఇంట్లోనే సినిమాలు చూస్తున్నాం.
– వి.నానాజీ, రాయలం

చాలా వరకు తగ్గారు



ఓటీటీలు వచ్చాక థియేటర్‌కు వచ్చే ప్రేక్షకుల సంఖ్య చాలా తగ్గింది. పెద్ద హీరోల సినిమాలు బాగుంటే నాలుగు వారాలు లేదా పది రోజుల హడావుడి ఉంటుంది. ఓటీటీలతో పబ్లిక్ ఇంట్రెస్ట్ బాగా తగ్గింది. మెయింటెనెన్స్ ఖర్చులు కూడా రావడం లేదు.
– డి.బుజ్జి, మారుతీ థియేటర్ మేనేజ్‌మెంట్, పాలకొల్లు

అంబేడ్కర్ విగ్రహానికి వినతి

కూటమి దాడులను ఖండిస్తూ నిరసన



కొయ్యలగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం అందిస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు

కొయ్యలగూడెం: రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జరుగుతున్న దాడులకు నిరసనగా కొయ్యలగూడెంలో అంబేడ్కర్ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకులు శనివారం వినతి పత్రం సమర్పించారు. ఎస్సీ సెల్ నాయకుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ దాడులపై ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈనెల 14న రాత్రి బయ్యన్నగూడెం దళితవాడలో జొన్నకూటి పట్టియ్య ఇంటిపై కూటమి శ్రేణులు దౌర్జన్యం చేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. పది రోజుల వ్యవధిలో సరిపల్లి, కన్నాపురం, మంగపతిదేవిపేట గ్రామాల్లోని వైఎస్సార్‌సీపీ శ్రేణులపై జనసేన, టీడీపీలకు చెందిన నాయకులు అరాచకాలు సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో కార్యకర్తల్లో మనోధైర్యం కల్పించడం కోసం 'జగనన్నకు తోడుగా కార్యకర్తకు అండగా' కార్యక్రమాన్ని చేపట్టనున్నామని, దాడులకు గురైన కార్యకర్తల వద్దకు వెళ్లి వారి భద్రతపై భరోసా కల్పించడమే ముఖ్య ఉద్దేశమని అన్నారు. నాయకులు చిడిపి రవి, దూలపల్లి కాంతారావు, ఏలేటి చంద్రం, ఏలేటి భాస్కర్, ఊసల బోసు, పూలపల్లి రవి, తొంటా వాసు, బొబ్బర బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జరిగిన సంఘటనలపై పోలవరం మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు మాట్లాడుతూ కూటమి నేతల దాడులు సరికాదని, శాంతిభద్రతల పరిరక్షణకు అధికారులు కృషిచేయాలని కోరారు.

శ్రీవారి క్షేత్రం.. భక్తజన సాగరం



అనివేటి మండపంలో భక్తుల రద్దీ

ద్వారకాతిరుమల చినవెంకన్న క్షేత్రం శనివారం భక్తులతో కిటకిటలాడింది. వేకువజాము నుంచే భక్తుల రాక మొదలైంది. ఆలయ తూర్పురాజగోపుర ప్రాంతం, అనివెట్టి మండపం, వైకుంఠం క్యూకాంప్లెక్స్, దర్శనం క్యూలైన్లు, ప్రసాదం, టికెట్ కౌంటర్లు, కేశఖండన శాల, నిత్యాన్నదాన విభాగాలు భక్తులతో పోటెత్తాయి. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని అన్ని కంపార్ట్‌మెంట్లు నిండిపోవడంతో భక్తులు ఆలయ ఆవరణలో క్యూలు కట్టారు. దేవస్థానం సిబ్బంది క్యూలైన్లలో భక్తులకు నిరంతరాయంగా మంచి నీటిని అందించారు. ఆలయ అనివేటి మండపంలో భజన మండలి సభ్యులు ప్రదర్శించిన కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. సాయంత్రం వరకు క్షేత్రంలో భక్తుల రద్దీ కొనసాగింది.
– ద్వారకాతిరుమల



వైకుంఠం క్యూ కాంప్లెక్స్ బయట బారులు

రహదారి భద్రత.. రక్షణ బాధ్యత

రెగ్యులర్ పోలీసింగ్
- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ
- జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ఫేస్‌వాష్ కార్యక్రమం
- అంతర్ జిల్లా, రాష్ట్ర చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక పహారా
- జిల్లాలో నైట్‌బీట్ తనిఖీలు ముమ్మరం



కైకలూరులో రాత్రివేళలో వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు



రాత్రివేళ లారీ డ్రైవర్లకు ఫేస్‌వాష్ చేయిస్తున్న దృశ్యం

సాక్షి ప్రతినిధి, ఏలూరు: సార్వత్రిక ఎన్నికలు జిల్లాలో ప్రశాంతంగా ముగిశాయి. ఘర్షణలు, వివాదాలు పూర్తిగా సర్దుమణగడంతో పోలీస్ యంత్రాంగం రెగ్యులర్ పోలీసింగ్‌పై దృష్టి సారించింది. కానిస్టేబుల్ మొదలు జిల్లా ఎస్పీ వరకు సుమారు రెండు నెలల పాటు పూర్తిగా ఎన్నికల విధుల్లో ఉన్నారు. ఈనెల 6తో ఎన్నికల కోడ్ ముగియడం జిల్లా స్థాయి, సబ్‌డివిజన్ సమీక్షలు పూర్తి చేసి రెగ్యులర్ పోలీసింగ్‌లో నిమగ్నమయ్యారు. జాతీయ, రాష్ట్ర రహదారులపై ప్రమాదాల నివారణకు స్పెషల్ డ్రైవ్‌కు శ్రీకారం చుట్టారు.

అర్ధరాత్రి ప్రమాదాలు నివారించేలా..
ఏలూరు జిల్లా పరిధిలో ఏలూరు, జంగారెడ్డిగూడెం, నూజివీడు, పోలవరం సబ్ డివిజన్లు ఉన్నాయి. ప్రధానంగా విజయవాడ, ఏలూరు జాతీయ రహదారితో పాటు మిగిలిన రాష్ట్ర రహదారులపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కేవలం విజయవాడ–ఏలూరు జాతీయ రహదారిపై నెలకు సగటున 20 వరకు రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే ఏలూరు–చింతలపూడి, హనుమాన్ జంక్షన్, నూజివీడు, ఏలూరు–కైకలూరు మార్గాల్లో జరిగే ప్రమాదాల్లో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ క్రమంలో రహదారి ప్రమాదాల నివారణకు రవాణాశాఖ అధికారులతో సంయుక్తంగా బ్లాక్ స్పాట్లను గుర్తించారు. దీంతో పాటు జాతీయ రహదారిపై టోల్‌గేట్ల సమీపంలోని ఏలూరు, ఇతర ప్రధాన ప్రాంతాల సమీపంలో అర్ధరాత్రి 2 నుంచి వేకువజాము 5 గంటల వరకు నైట్‌బీట్ పోలీసులు విధుల్లో ఉంటూ ఫేస్‌వాష్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రధానంగా లారీ డ్రైవర్లను గుర్తించి జిల్లాలోని అన్ని సబ్ డివిజన్లల్లో ఫేస్‌వాష్ కార్యక్రమం కొనసాగిస్తున్నారు. అలాగే ఎన్నికల సమయంలో జిల్లాలో 8 రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్టులు, 12 అంతర్ జిల్లాల చెక్‌పోస్టులను ఏర్పాటుచేశారు. రోజూ అన్ని చెక్‌పోస్టుల వద్ద ఉదయం, సాయంత్రం వాహనాలను పరిశీలిస్తున్నారు. రాత్రిపూట డ్రంక్ అండ్ డ్రైవ్ కూడా నిర్వహిస్తున్నారు.

నైట్‌బీట్ పటిష్టం : దొంగతనాల నివారణకు రాత్రి గస్తీ పెంచారు. ప్రధానంగా ఆలయాలు, చర్చిలు, మసీదుల వద్ద నైట్‌బీట్ పెంచారు. రోజూ రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో నైట్‌రౌండ్స్ పూర్తిస్థాయిలో నిర్వహించడంతో పాటు ప్రత్యేకంగా ప్రార్థనా స్థలాలతో పాటు ఏటీఎం కేంద్రాల వద్ద గస్తీ పెంచారు. కొత్త వ్యక్తుల కదలికలపై నిఘా పెట్టారు. ఎన్నికల హడావుడి ముగియడంతో సాధారణ జనజీవనానికి విఘాతం లేకుండా ముందస్తు చర్యల్లో భాగంగా నైట్‌బీట్‌లు పటిష్టం చేసి రోజూ జిల్లాలో స్థితిగతులపై ఎస్పీ మేరీ ప్రశాంతి సమీక్షలు నిర్వహిస్తున్నారు.

బక్రీద్ నేపథ్యంలో ముందస్తు చర్యలు
బక్రీద్ పండగ నేపథ్యంలో జిల్లాలో మతసామరస్యానికి విఘాతం కలగకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అన్ని సబ్ డివిజన్ల పరిధిలోని స్టేషన్ అధికారులు ఆయా పరిధిలోని మసీదు కమిటీలతో పాటు ఇతరులతో సమావేశమై ప్రశాంత వాతావరణంలో సోమవారం పండగ నిర్వహించుకోవాలని సూచించారు. ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు లేకుండా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ట్రాఫిక్‌కు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు.

అడుగంటిన జలం

- ప్రాజెక్టుల్లో తగ్గుతున్న నీటిమట్టాలు
- అడుగంటుతున్న జలాశయాలు
- మూడొంతులు ఎండిపోయిన చెరువులు
- అంతంతమాత్రంగా భూగర్భ జలాలు



జంగారెడ్డిగూడెం వద్ద తగ్గుముఖం పట్టిన ఎర్రకాలువ జలాశయం నీటిమట్టం



చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం వద్ద తమ్మిలేరు రిజర్వాయర్ నీటిమట్టం

చింతలపూడి: జిల్లాలోని మెట్ట ప్రాంతంలో సాగునీటి ప్రాజెక్టుల నీటిమట్టాలు తగ్గుముఖం పడుతున్నాయి. గతేడాది తొలకరిలో భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులు పూర్తిగా నిండాయి. అయితే ఆ తర్వాత సరైన వర్షాలు లేకపోవడంతో భూగర్భ జలమట్టం నానాటికీ పడిపోతోంది. దీంతో భూగర్భ జలాలపై ఆధారపడిన మెట్ట ప్రాంతంలో పరిస్థితి అధ్వానంగా మారింది. ఇప్పటికే చాలా ప్రాంతాల్లో చెరువులు ఎండి పోవడంతో పశువులకు తాగునీరు కూడా అందని దుస్థితి. ప్రాజెక్టుల్లో నీరు ఉంటే భూగర్భ జలాలు ఇంతలా పడిపోయే ప్రమాదం ఉండదని నిపుణులు అంటున్నారు. కాగా రైతులు ఆందోళన చెందాల్సిన పని లేదని జూన్, జూలై నెలల్లో తొలకరి వర్షాలు కురిసి ప్రాజెక్టుల్లోకి నీరచేరితే పరిస్థితి చక్కబడుతుందని ఇరిగేషన్ డీఈ బి.శ్రీనివాసరావు చెప్పారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో మధ్యతరహా నీటిపారుదల కింద తమ్మిలేరు, ఎర్రకాలువ, విజయరాయి ఆయకట్టులు ఉండగా చిన్న నీటిపారుదల కింద జల్లేరు జలాశయంతో పాటు 1,398 సాగునీటి చెరువులు ఉన్నాయి. వీటిలో తమ్మిలేరు, ఎర్రకాలువ, విజయరాయి ఆయకట్టుల కింద 43,500 ఎకరాలు సాగవుతుండగా, చిన్న నీటిపారుదలకు చెందిన జల్లేరు జలాశయం, చెరువుల కింద 1,19,284 ఎకరాలు సాగవుతోంది.

ఎర్రకాలువ : సుమారు 19 వేల ఎకరాలకు సాగు నీరు అందిస్తున్న కొంగువారిగూడెం కరాటం కృష్ణమూర్తి ఎర్రకాలువ ప్రాజెక్టు జలాశయం నీటిమట్టం సామర్థ్యం 83.50 మీటర్లు కాగా డెడ్ స్టోరేజీకు చేరుకోవాలంటే 76 మీటర్లు ఉండాలి. ప్రస్తుతం ప్రాజెక్టు నీటిమట్టం 80.20 మీటర్లకు చేరుకుంది. ఏటా వర్షాకాలంలో వృథాగా పోతున్న వేల క్యూసెక్కుల ఎర్రకాలువ వరద నీటిని సాగు నీటికి వినియోగించుకోవాలనే ఉద్దేశంతో పోలవరం నియోజకవర్గంలోని టి.నరసాపురం సమీపంలో నందమూరి విజయసాగర్ ప్రాజెక్టును ప్రభుత్వం నిర్మించింది. అప్పటి నుంచి ప్రాజెక్టు క్రింద అధికారికంగా సుమారు 1,000 ఎకరాలు, అనధికారికంగా మరో 1,000 ఎకరాలు సాగవుతోంది. ఎర్రకాలువలో నీరు అడుగంటితే నందమూరి విజయసాగర్ ప్రాజెక్టు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉంది.

తమ్మిలేరు: చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం సమీపంలో 3 టీఎంసీల సామర్థ్యం గల తమ్మిలేరు జలాశయా న్ని నిర్మించారు. ప్రాజెక్టు కింద ఏలూరు జిల్లాలో 4,200 ఎకరాలు, ఎన్‌టీఆర్ కృష్ణా జిల్లాలో 4,969 ఎకరాలు సాగు చేస్తున్నారు. ఈ ప్రాజెక్టులో నీరు ఉంటే చుట్టుపక్కల మండలాల్లో భూగర్భ జలాలు సమృద్ధిగా ఉంటాయి. ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం సామర్థ్యం 355 అడుగులు. ప్రస్తుతం ప్రాజెక్టులో 330 అడుగుల నీటిమట్టం ఉంది. దీంతో పలు గ్రామాల్లో భూగర్భ జలాలు తగ్గుముఖం పడుతున్నాయి. ఇదిలా ఉండగా చింతలపూడి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తేనే మెట్టకు సాగునీటి కష్టాలు తప్పుతాయని రైతులు అంటున్నారు.

క్లుప్తంగా

నేత్రపర్వంగా వార్షికోత్సవ వేడుకలు



క్షేత్రదేవత కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయ యాగ శాలలో హోమాలు నిర్వహిస్తున్న పండితులు


ద్వారకాతిరుమల: శ్రీవారి ఆలయానికి ఉపాలయమై, క్షేత్రదేవతగా విరాజిల్లుతోన్న శ్రీ కుంకుళ్లమ్మ అమ్మవారి ఆలయంలో వార్షికోత్సవ వేడుకలు వైభవంగా జరుగుతున్నాయి. శనివారం ఉదయం 9 గంటల నుంచి గణపతి పూజ, సర్వతోభద్ర మండలి ఆరాధన, మూల మంత్ర అనుష్టానం అనంతరం హోమాలను ఆలయ అర్చకులు, పండితులు వేద మంత్రోచ్ఛరణల నడుమ అట్టహాసంగా నిర్వహించారు. ఆదివారం పూర్ణాహుతితో వేడుకలు ముగుస్తాయని ఆలయ ఈఓ తెలిపారు.

పశ్చిమపై గుంటూరు విజయం

మూలపాడు(ఇబ్రహీంపట్నం) : ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం మండలం మూలపాడులోని ఏసీఏ గ్రౌండ్‌లో జరుగుతున్న సెంట్రల్ జోన్ ఇంటర్ డిస్ట్రిక్ట్ మెన్ క్రికెట్ టోర్నీలో శనివారం వెస్ట్ గోదావరిపై గుంటూరు విజయం సాధించింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గుంటూరు జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్లకు 357 పరుగుల భారీస్కోర్ చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన వెస్ట్ గోదావరి జట్టు నిర్ణీత 50 ఓవర్లకు 8 వికెట్లు కోల్పోయి 225 పరుగులు మాత్రమే చేసి ఓటమి పాలైంది.

వాన రాకడ మీ అరచేతిలో

యాప్‌లతో రైతులను అప్రమత్తం చేస్తున్న వాతావరణ శాఖ



భీమవరం : గతంలో వాతావరణం సమాచారం రైతులకు అందుబాటులో లేకపోవడంతో వ్యవసాయం దాని అనుబంధ రంగాలపై ఆధారపడ్డ లక్షలాదిమంది తీవ్రంగా నష్టపోయేవారు. వరి నారుమడి వేసిన నాటి నుంచి పంట చేతికి వచ్చేవరకు వర్షాలతో రైతన్నకు ఇబ్బందులు తప్పేవికావు. వర్షాలు, ఈదురు గాలుల తీవ్రతకు పంటకు తీవ్ర నష్టం ఏర్పడేది. పిడుగులు వల్ల రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు ప్రాణాలు కోల్పోయేవారు. పిడుగు పడే అవకాశం ముందుగా తెలుసుకునే అవకాశం లేక పోవడంతో ప్రాణ, ఆస్తి నష్టం ఎక్కువగా జరిగేది. భారీ వర్షాలతో పంటచేలు దెబ్బతినేవి. ఇలాంటి పరిస్థితికి భారత వాతావరణ విభాగం (ఐఎండీ) తెర దించింది. గ్రామ పంచాయతీ స్థాయిలోనే వాతావరణం అంచనాలు విడుదల చేస్తోంది. చేతిలో స్మార్ట్‌ఫోన్, ఇంటర్ నెట్ సౌకర్యం ఉంటే వాతావరణం వివరాలు తెలుసుకుని అప్రమత్తమయ్యే వీలు ఏర్పడింది. విత్తనం వేయడం దగ్గర నుంచి ఎరువులు వేసే సమయం, పంట మాసూళ్ల సమయంలో వర్షం వల్ల రైతుకు నష్టం వాటిల్లేది. ఇలాంటి నష్టాల నుంచి బయటపడేందుకు 'మేఘదూత్' యాప్ రూపుదిద్దుకుంది. 'మేఘదూత్' సాయంతో వారం రోజులు ముందుగానే నాలుగైదు రోజుల వాతావరణ మార్పులు, వర్షసూచన, ఉష్ణోగ్రత వివరాలను తెలుసుకునే అవకాశం ఉంది. ఈ యాప్ ద్వారా ప్రతి మంగళ, శుక్రవారాల్లో వాతావరణ సమాచారంతో ఆగ్రో మెట్ ఫీల్డ్ యూనిట్లు(ఏఎంఎఫ్‌యూ) రైతులకు మెసేజ్ పంపుతున్నాయి.

పిడుగు సమాచారం కోసం వజ్రపాత్

గూగుల్ ప్లేస్టోర్ నుంచి వజ్రపాత్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలి. యాప్ గుర్తుపై నొక్కితే రెండు రకాల సమాచారం వస్తుంది. ఎడమ వైపు పిడుగు గుర్తు, పిడుగు సమాచారం కనిపిస్తుంది. అక్కడ నొక్కితే మనమున్న ప్రాంతం సహా మ్యాప్ కనిపిస్తుంది. రెడ్, ఆరెంజ్, ఎల్లో కలర్స్ వలయాలు కనిపిస్తాయి. వీటి పక్కనే 8, 15, 30 అంకెలుంటాయి. ఈ అంకెల ప్రకారం అంటే కొద్ది సేపట్లో ఎంత దూరంలో పిడుగు పడే అవకాశముందో చూపిస్తుంది. దీంతో రైతులు, ప్రజలు అప్రమత్తమయ్యే అవకాశముంటుంది.

రెయిన్ అలారం

గూగుల్ ప్లేస్టోర్ నుంచి రెయిన్ అలారం యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. వినియోగదారుడికి అందిన సమాచారం మేరకు అతను ఉండే ప్రాంతానికి సమీపంలోని 20 కిలోమీటర్ల పరిధిలో ఎక్కడ వర్షం పడే అవకాశముందో తెలుసుకోవచ్చు. వర్షం ముప్పును ముందుగా గుర్తించి తగిన చర్యలు తీసుకునేందుకు వీలుంటుంది.

వెదర్ యాప్‌తో ఎన్నో ప్రయోజనాలు

వెదర్ యాప్ అందుబాటులోకి రావడంతో ముఖ్యంగా రైతులకు అనేక ప్రయోజనాలున్నాయి. ఎప్పటికప్పుడు వాతావరణ సమాచారాన్ని తెలుసుకునే వీలుంటుంది. రైతులకు వర్ష సూచన తెలియకపోవడంతో విత్తనాలు, ఎరువులు వేసుకోవడం పురుగుమందుల పిచికారి చేసిన వెంటనే వర్షం రావడం వల్ల నష్టపోతున్నారు. వెదర్ యాప్‌తో వర్ష సూచనలు తెలుసుకోవడం ద్వారా అప్రమత్తమయ్యే అవకాశాలు ఉంటాయి.

– జెడ్.వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయశాఖాధికారి, భీమవరం

హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లమో కోర్సుకు ఆహ్వానం

ఏలూరు (టూటౌన్): ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన అభ్యర్థులకు వెంకటగిరిలోని శ్రీ ప్రగడ కోటయ్య మెమోరియల్ ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్‌లూమ్ టెక్నాలజీలో డిప్లమో కోర్సు కోసం ఈ నెల 20న స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నామని జిల్లా హ్యాండ్‌లూమ్, టెక్స్‌టైల్స్ అధికారి రఘునందన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర వివరాలకు కాలేజ్ వెబ్‌సైట్ లేదా 94417 95408, 98661 69908, 90102 43054 నెంబర్లలో సంప్రదించాలని కోరారు. ఆసక్తి గల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జంగారెడ్డిగూడెం బ్రాంచ్ (02733), జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 రూల్ 8(1) & 8(2) క్రింద)

[illegible] ... 1వ ఋణగ్రహీత : శ్రీ కొవ్వూరి రామా రెడ్డి, తండ్రి : [illegible], ఇంటి నెం.7-3-149, [illegible], ఏలూరు రోడ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా. 2వ ఋణగ్రహీత : శ్రీమతి కొవ్వూరి వీర లక్ష్మి, భర్త : [illegible], ఇంటి నెం. 7-3-149, ... 3వ ఋణగ్రహీత : శ్రీమతి [illegible] ... తేది.30.03.2024 నాటికి ... రూ.49,06,294.00 ... తేది.31.03.2024 నుండి ... తేది.30.03.2024 న సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు జారీచేయడమైనది. [illegible]

[illegible] ... సెక్షన్ 13(4) ప్రకారము తే.11.06.2024 న [illegible]

[illegible] ... తేది.30.03.2024 నాటికి రూ.49,06,294.00 ... + తేది.31.03.2024 నుండి ... స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, జంగారెడ్డిగూడెం బ్రాంచ్, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా [illegible]

[illegible] ... సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) ... [illegible]

స్థిరాస్తుల వివరములు

పార్టు – 1 : [illegible]

పార్టు – 2 : ఆస్తి –1 : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, జంగారెడ్డిగూడెం గ్రామం & మండలం, వార్డు నెం. 10, అసెస్‌మెంట్ నెం.1142011177 & [illegible] నెం.526/4, ... డోర్ నెం.7-3-150 ... 107 చ.గజాలు ... (208 చ.అడుగుల ...) & ... (606 చ.అడుగుల ...) ... దస్తావేజు నెం.5690/2017, తేది.21.10.2017 & ... దస్తావేజు నెం.7118/2019, తేది.14.10.2019 ... శ్రీమతి [illegible], భర్త : ఎస్. నాగేశ్వర రావు గారికి చెందినది. హద్దులు : తూర్పు : [illegible] ... 32 అ.లు, దక్షిణం : ... 29.9 అ.లు, పడమర : ... పంచాయితీ రోడ్ 06 గజాలు, ఉత్తరం : 30 అ.లు పంచాయితీ రోడ్.

ఆస్తి – 2 : పశ్చిమ గోదావరి జిల్లా, జంగారెడ్డి గూడెం సబ్-రిజిస్ట్రార్ ఆఫీసు, జంగారెడ్డిగూడెం గ్రామం & మండలం, వార్డు నెం.10, ... డోర్ నెం.7-3-149 ... 265 చ.గజాలు ... (180 చ.గజాలు + 85 చ.గజాలు 100 చ.గజాలు) ... అమ్మకపు దస్తావేజు నెం.576/1991, తేది.04.05.1991 ప్రకారం శ్రీ కొవ్వూరి రామారెడ్డి గారికి చెందిన 100 చ.గజాలు సదరు హద్దులు :
తూర్పు : [illegible] ... పడమర : [illegible] ... ఉత్తరం : [illegible]

అమ్మకపు దస్తావేజు నెం.1805/2004, తేది.21.06.2004 ప్రకారం శ్రీ కొవ్వూరి వీర లక్ష్మి గారికి చెందిన 85 చ.గజాలు సదరు హద్దులు :
తూర్పు : [illegible] ... పడమర : [illegible] ... ఉత్తరం : [illegible]

అమ్మకపు దస్తావేజు నెం.2732/2008, తేది.09.07.2008 ప్రకారం శ్రీ కొవ్వూరి రామారెడ్డి గారికి చెందిన 100 చ.గజాలు సదరు హద్దులు :
తూర్పు : 10 అ.లు [illegible] ... 75 అ.లు, పడమర : [illegible] ... 10 అ.లు, ఉత్తరం : [illegible] ... 75 అ.లు.

ప్రదేశం : జంగారెడ్డిగూడెం   సం/–అధీకృత అధికారి
తేది : 11.06.2024   స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలి

రైతు కూలీ సంఘం అధ్యక్షురాలు ఝాన్సీ పిలుపు



రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభల సందర్భంగా ఏలూరులో నిర్వహించిన భారీ ప్రదర్శన



ప్రదర్శన ముందు భాగంలో డప్పు కళాకారుల నృత్యాలు

ఏలూరు (టూటౌన్): ప్రజా అనుకూల విధానాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను నిలదీయాలని రైతు కూలీ సంఘం (ఆంధ్రప్రదేశ్) రాష్ట్ర అధ్యక్షురాలు సింహాద్రి ఝాన్సీ పిలుపు నిచ్చారు. రైతు కూలీ సంఘం రాష్ట్ర మహాసభలు శనివారం ఏలూరులో అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభ సభ అనంతరం వేలాది మంది రైతు కూలీలు, ఆదివాసీలతో పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించారు. సాయంత్రం 3 గంటలకు స్థానిక టుబాకో మర్చంట్స్ అసోసియేషన్ హాలు నుంచి ప్రారంభమైన ప్రదర్శన ఫైర్‌స్టేషన్, కెనాల్ రోడ్, అంబికా సెంటర్, మెయిన్ బజార్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభ వేదిక వద్దకు చేరుకుంది. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో రాష్ట్ర అధ్యక్షురాలు ఝాన్సీ మాట్లాడుతూ నూతనంగా అధికారంలోకి వచ్చిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మౌలిక సమస్యలపై దృష్టి సారించాలన్నారు. ఆదివాసీలను అడవుల నుంచి తరిమేసే విధానాల పట్ల పాలకులు చర్యలు తీసుకోవాలన్నారు. పాలకులు ఎవరైనా కార్పొరేట్, సామ్రాజ్యవాదులకు అనుకూల విధానాల్ని అనుసరిస్తున్నారని విమర్శించారు. పోలవరం నిర్వాసితులకు వెంటనే సమగ్ర శాస్త్రీయ పరిహారం, పునరావాసం కల్పించాలన్నారు. ఏఐఎఫ్టీయు(న్యూ) రాష్ట్ర కార్యదర్శి జె.కిషోర్ బాబు మాట్లాడుతూ కార్మికులు, రైతులు ఐక్యంగా రానున్న కాలంలో మరిన్ని పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. స్త్రీ విముక్తి సంఘటన రాష్ట్ర అధ్యక్షురాలు చల్లపల్లి విజయ మాట్లాడుతూ రైతు కూలీ, పేద మహిళలపై గ్రామీణ ప్రాంతాల్లో భూస్వామ్య, పెత్తందారీ శక్తులు సాగిస్తున్న అత్యాచారాలు, దాడులను తీవ్రంగా ఖండించారు. మద్యాన్ని ప్రధాన ఆదాయ వనరుగా చేసుకుంటున్న పాలకుల విధానాలపై సమష్టి పోరాటాలు సాగించాలన్నారు. ఈ సభలో సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి డి.వర్మ, తెలంగాణ నాయకులు ప్రసాదన్న, బిహార్ నాయకులు అశోక్ బైఠా, పీడీఎస్ఓ రాష్ట్ర కార్యదర్శి ఏ.సురేష్, ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు, ఏపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడారు. మహాసభల సందర్భంగా శనివారం సాయంత్ర ఏలూరు నగరంలో నిర్వహించిన ప్రదర్శన ప్రజలను ఆకట్టుకుంది. ఆదివాసీల సంప్రదాయ నృత్యం, ప్రజా కళాకారుల డప్పు నృత్యాలు అలరించాయి. పోలవరం నిర్వాసితులతో పాటు, రాష్ట్రంలో వివిధ జిల్లాల నుంచి వచ్చిన రైతు కూలీ పేదలు ఎర్రజెండాలు చేబూని, నినాదాలు చేస్తూ ప్రదర్శనలో పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎంఎస్ నాగరాజు అధ్యక్షతన జరిగిన బహిరంగ సభలో సభా వేదికపై విప్లవ ఉద్యమ అమర వీరుల త్యాగాల గురించి గానం చేస్తూ నృత్య రూపకాన్ని ప్రదర్శించారు.

Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా
వన్‌టౌన్ బ్రాంచ్, 9-76-32, కె.టి.రోడ్డు, వన్‌టౌన్, విజయవాడ, ఎన్టీఆర్ జిల్లా -520001

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)
(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం)

[illegible] ... ఋణగ్రహీతలు శ్రీమతి [illegible], తండ్రి : [illegible], డి.నెం.7-32, ... తెలంగాణ - 507301 మరియు శ్రీ [illegible], తండ్రి : [illegible], డి.నెం.9-1-90, ... ఆంధ్రప్రదేశ్ - 534001, ... తేది.12.02.2024 నాటికి రూ.51,12,850.11 పై (అక్షరాల [illegible]) + తేది.12.02.2024 నుండి [illegible] ... తేది.12-02-2024న డిమాండ్ నోటీసు జారీ చేయుటయైనది మరియు తేది.14.03.2024న సాక్షి (తెలుగు దిన పత్రిక) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (ఇంగ్లీష్ దినపత్రిక)లలో ప్రచురించబడినది.

[illegible] ... సెక్షన్ 13(4) ... రూల్ 8 ప్రకారము తేది.13-06-2024న [illegible]

[illegible] ... తేది.12.02.2024 నాటికి రూ.51,12,850.11 పై ... + తేది.12.02.2024 నుండి ... బ్యాంక్ ఆఫ్ బరోడా, వన్‌టౌన్ బ్రాంచ్, విజయవాడ [illegible]

[illegible] ... సెక్షన్ 13 (8) ... [illegible]

స్థిరాస్తి వివరములు:
ఏలూరు జిల్లా, ఏలూరు ఎస్ఆర్ఓ, ఏలూరు టౌన్, [illegible] పేట, టిఎస్ నెం.156, పాత మున్సిపల్ వార్డు నెం.1[illegible], డి.నెం.9-1-[illegible], పాత అసెస్మెంట్ నెం.[illegible], ప్రస్తుత అసెస్మెంట్ నెం.1075006174లోని 200 చ.గజాలు లేదా 167.220 చ.మీ.ల ఇంటి స్థల విస్తీర్ణం [illegible] ... హద్దులు: తూర్పు : మున్సిపల్ రోడ్డు, పడమర : [illegible], ఉత్తరం : [illegible], దక్షిణం : [illegible] ఆస్తి.

తేది : 13-06-2024   సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ   బ్యాంక్ ఆఫ్ బరోడా

సాయ్ స్పోర్ట్స్ హాస్టల్ సెలక్షన్స్

ఏలూరు రూరల్ : ఈ నెల 21, 22 తేదీల్లో ఏలూరులోని సాయ్ స్పోర్ట్స్ హాస్టల్ సెలక్షన్స్ నిర్వహిస్తామని సెంటర్ ఇన్‌చార్జి డి.వినాయక్‌ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. వెయిట్ లిఫ్టింగ్ అంశంలో బాలికలకు ఈ పోటీలు చేపట్టనున్నామని వివరించారు. 12 నుంచి 18 ఏళ్ల వయస్సులోపు వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్నవారు గెజిటెడ్ అధికారితో అటెస్ట్ చేసిన ఒరిజినల్ పుట్టిన తేదీ ధ్రువపత్రం లేదా పదో తరగతి సర్టిఫికెట్, ఆధార్ కార్డు, స్పోర్ట్స్ సర్టిఫికెట్స్, పాస్‌పోర్టు సైజు ఫొటోలు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్‌తో జూన్ 21న ఉదయం 7 గంటలకు ఏలూరు అల్లూరి సీతారామరాజు స్టేడియంకు హాజరుకావాలని సూచించారు. మరింత సమాచారం కోసం 98853–12356 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

పడాలలో వ్యక్తి హత్య

తాడేపల్లిగూడెం: మండలంలోని పడాలలో పాత బాకీ వసూళ్ల నేపథ్యంలో తలెత్తిన ఘర్షణలో శనివారం రాత్రి ఓ వ్యక్తి హత్యకు గురయ్యాడు. పడాల గ్రామానికి చెందిన లింగంపల్లి రాము ఇంటికి లింగంపల్లి బాబి బాకీ వసూలు కోసం వెళ్లాడు. ఈ నేపథ్యంలో ఇద్దరి మధ్య సొమ్ము విషయంలో తీవ్ర ఘర్షణ తలెత్తింది. దీంతో లింగంపల్లి బాబి ఒక్కసారిగా రాముపై కత్తితో దాడి చేశాడు. ఈ ఘటనను చూసి అడ్డుకోవడానికి వెళ్లిన రాము బంధువులు కొత్త శ్రీను, కొత్త సరస్వతిలపై కూడా బాబి దాడి చేశాడు. అయితే కత్తిపోట్లకు గురైన రాము అక్కడికక్కడే మృతి చెందాడు. మిగిలిన ఇద్దరికీ తీవ్రగాయాలు కావడంతో తాడేపల్లిగూడెం ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. నిందితుడు లింగంపల్లి బాబి పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

24 నుంచి ఏసీఏ క్రికెట్ పోటీలు



అండర్-16 జట్టుకు ఎంపికైన బాలురు

ఏలూరు రూరల్: ఈ నెల 24 నుంచి మంగళగిరిలో అండర్–16 బాలుర అంతర జిల్లాల క్రికెట్ పోటీలు జరగనున్నాయని ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.ఆదిత్యవర్మ, కార్యదర్శి శ్రీనివాసరాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే ఈ పోటీల్లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టు ఎంపిక పోటీలు శనివారం నిర్వహించామని పేర్కొన్నారు. ఆశ్రం వైద్య కళాశాల క్రికెట్ మైదానంలో ఎంపిక పోటీలకు వివిధ ప్రాంతాల నుంచి బాలురు తరలివచ్చారని వివరించారు.

ఉద్యోగాల ఎంపికలో అవకతవకలు

ఏలూరు (ఆర్ఆర్‌పేట) : జిల్లాలో శిశు సంక్షేమ శాఖలో ఇటీవల జరిగిన ఉద్యోగ నియామకాల్లో భారీగా అవకతవకలు జరిగాయని రవి కుమార్ అనే నిరుద్యోగి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఉద్యోగాలకు విద్యార్హత లేకపోయినా జిల్లా అధికారుల కుటుంబ సభ్యులనే ఎంపిక చేశారని విమర్శించారు. ఫిర్యాదుపై స్పందించండంతో ఏపీ సెక్రటేరియట్ నుంచి శైలజ అనే అధికారి శనివారం ఏలూరుకు చేరుకుని ఈ అంశంపై విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఫిర్యాదురారు రవి కుమార్ మీడియాతో మాట్లాడుతూ శిశు సంక్షేమ శాఖలో మొత్తం 19 పోస్టులకు 11 పోస్టులకు జిల్లా అధికారులు భారీ మొత్తంలో మామూళ్ల వసూలు చేసి ఉద్యోగ ఎంపికలు చేశారన్నారు. తనకు అకౌంటెంట్ పోస్టుకు అర్హత ఉన్నా డీసీఓ కార్యాలయంలో పని చేసే వ్యక్తి తన కుమారుడికి ఉద్యోగం వేయించుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశు గృహ మేనేజర్ ఉద్యోగానికి విద్యార్హత పీజీ ఉండాల్సి ఉండగా గత సంవత్సరం ఈ పోస్టుకు ఎంపిక చేసిన వ్యక్తికి పీజీ విద్యార్హత లేదనే విషయంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లానన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

Real Estate

FLAT FOR SALE
■ ఏలూరు కట్టా సుబ్బారావు తోట గవరవరం మెహర్ బాబాగుడి ప్రక్కన రామరాజు హైట్స్ అపార్ట్‌మెంట్‌లో 4వ అంతస్తులోని 2BHK ఫ్లాట్ అమ్మకమునకు కలదు. ఉత్తరాభి ముఖంగా సంప్ర. 99121 92941, 99669 72224 [P-192887]

■ శ్రీ సాయితేజ రెసిడెన్సీ నందు 3 BHK (1650 చ.అ॥) తూర్పుఫేస్ ఫ్లాట్స్ ఏలూరు సత్రంపాడు పంచాయితీ ఆఫీసు ఎదురుగా గృహప్రవేశమునకు సిద్ధముగా కలవు. 45 లక్షలు మాత్రమే. ✆ 88855 11544 [B-195]

SITE FOR SALE
■ గోపాలపురం, భీమోలు చెరువు దగ్గర పౌల్ట్రీ బ్రాయిలర్ 3.33 ఎకరములతో బ్యాంకు ఆక్షను నందు 2,83,00,000/– కనీసపు ధరగా నిర్ణయించి అమ్మబడును. ఫోన్ : 80994 44378, 82494 83472, 98496 36969 [V- 606]

■ కొయ్యలగూడెం, అంకాయలగూడెం, రోటరీ ఫంక్షన్ హాలు దగ్గర, హైవేకు ఆనుకొని ఉన్న 9.49 ఎకరముల స్థలము బ్యాంకు ఆక్షను నందు 6,92,000/– కనీసపు ధరగా నిర్ణయించి వేలము నందు అమ్మబడును. ఫోన్ : 80994 44378, 82494 83472, 98496 36969 [V- 606]

Services

BUSINESS OFFER
■ ప్రతి గ్రామములో బ్యాంక్ కస్టమర్ సర్వీస్ ఫ్రాంఛైజ్ అవకాశము కలదు. ఇది ఉద్యోగము కాదు బిజినెస్ ఫ్రాంఛైజ్ సంప్ర: 90303 18679 [P-772756]

Wanted

■ Reputed School in Bhimavaram need Qualified, Experience Teachers for High School & Primary School Salary:18000 to 25000 P.M., Cont:08816 223416, 95816 36687. [P-772876]

■ భీమవరంలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్, O.T. టెక్నీషియన్స్, ల్యాబ్ టెక్నీషియన్స్ కావలెను. అనుభవం బట్టి ఆకర్షణీయమైన జీతం. సంప్ర: 99899 74843, 63029 65688 [P-772875]

■ తణుకు ఆఫీసులో డిప్లమా– బి.టెక్, సివిల్ ఇంజనీర్స్, ఫ్రెషర్స్ డేటా కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. జాబ్‌తో పాటు ట్రైనింగ్ ఇవ్వబడును. సం.ప్ర.91601 52999 [P-779459]

■ విజయవాడలో పెద్దవారిని/బెడ్ పేషెంట్‌లని వారి ఇంటి వద్దనే ఉండి చూసుకొనుటకు కేర్‌టేకర్స్ M/F, ఆయాలు, నర్సులు కావలెను. వసతి + భోజనం + మంచి జీతం. ✆ 91608 35559, 98850 25559 [B-108]

■ ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/– మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సప్ చేయగలరు. 95026 15217 [M-1185215]

■ ప్రముఖ రొయ్యల కంపెనీ నందు ఫీల్డ్ ఎగ్జిక్యూటివ్స్ భీమవరం, గణపవరం, పాలకొల్లు ఏరియాలలో ఉన్న స్టాఫ్(M)కావలెను.Q:ITI, ఇంటర్, Dip, డిగ్రీ, జీ: 13000-15000/- (P+PF+ESI) 9115456456, 6300950372 [G-795855]

■ గైనకాలజిస్ట్ & OT టెక్నీషియన్ కావలెను. అన్ని సదుపాయాలు గల ములుగు, వరంగల్ లోని ఒక హాస్పిటల్‌లో ఫుల్ టైమ్ కొరకు సంప్రదించండి నెం. 9949015656. [Z-1080589]

■ పనివారు కావలెను. హైదరాబాద్, బెంగళూరులో ఉండి ఇంటిపని, వంటపని, వృద్ధుల సేవ, పిల్లల పోషణకు స్త్రీలు, కావలెను. సంప్ర॥ 9391912949, 040-40123376. [H-800412]

■ కన్సల్టెన్సీ కాదుVP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు/పురుషులు, ఆయా,నర్సులు, వంటవారు,RMP&డాక్టర్స్ కావలెను. జీ: 15000 -40000,ఫ్రీరూం+భోజనం.Hyd.9014885406. [HA-250]

■ 1) Sales Engineers / Executives, 2) Service Engineers / Technicians, Required for a Reputed Air Compressors Company. Contact : ✆ 98481 13083, 77805 26322, Email : coastguru@gmail.com [B-307]

■ తణుకు ఫ్యాక్టరీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్, సెక్యూరిటీ సూపర్ వైజర్స్ అర్జెంటుగా కావలెను. గాయత్రి సెక్యూరిటీస్ సర్వీసెస్ తణుకు జీతం: 9,000 నుండి 14,500 వరకు ఇవ్వబడును. Ph: 9014421231, 9494135544. [WB-11406]

సినిమా వార్తల కోసం లాగిన్ అవ్వండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దిన పత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతి స్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటన దారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

రికవరి ఆఫీసర్ వారి కార్యాలయం-II
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్
డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్
ఆర్థిక మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం,
31-31-21, నారాయణ భవనం, సాయిబాబా వీధి, డాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020
ఫోన్ నెం.0891-2957045, ఇ-మెయిల్ : ro2.drtvpatnam@gmail.com

PROCLAMATION OF SALE-CUM-E-AUCTION SALE NOTICE
(ఆదాయపన్ను చట్టం 1961 యొక్క 2వ షెడ్యూలు రూల్ 52(2) చూడుము)
ఆర్.పి. నెం. 159/2018లో ఒ.ఎ.నెం.7/2016

1. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఇ-ఆంధ్రాబ్యాంక్), లబ్బీపేట బ్రాంచ్, విజయవాడ వెర్సస్ మెసర్స్ సాయి రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్ & ఇతరులు మరియు మధ్యనున్న ఒ.ఎ.నెం.7/2016 నకు సంబంధించి బ్యాంకులు మరియు ఫైనాన్షియల్ సంస్థలు బుణబకాయిల వసూలు చట్టం 1993 యొక్క సబ్ సెక్షన్ (22), సెక్షన్ 19 పరిధిలో మహారాజశ్రీ ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారిచే రికవరీ సర్టిఫికెట్ తేది. 01-02-2018న జారీచేయబడినది మరియు దానిని అమలుపరచు నిమిత్తం క్రింద సంతకం దారునికి పంపబడినది.

2. ఆర్.పి.నెం. 159/2018 నందు సూచించిన ప్రొసీడింగ్స్ ప్రకారం ఈ దిగువ పేర్కొన్న సర్టిఫికెట్ రుణగ్రహీతల నుండి రూ॥ 8,74,83,694.71 పై॥ (WCTL బకాయి బ్యాలెన్స్ రూ॥ 1,80,71,073.97 పైసలు సంవత్సరానికి @ 14% వడ్డీ, టర్మ్ లోన్-1 బకాయి బ్యాలెన్స్ రూ॥ 1,94,99,510/-సంవత్సరానికి @14.50% వడ్డీ, మరియు టర్మ్‌లోన్ -2 బకాయి బ్యాలెన్స్ రూ॥ 4,99,13,110.74 పై॥ సంవత్సరానికి @14.50% వడ్డీతో) 05-01-2016 నుండి నెలవారి వడ్డీతో రికవరీ సర్టిఫికెట్ మరియు వడ్డీ, కాస్ట్ మరియు ఇతర ఖర్చులు, మొదలైనవి ఈ దిగువ బుణగ్రహీతలనుండి తిరిగి వసూలు చేయబడును.

(CD 1) మెసర్స్ సాయి రెన్యూవబుల్ పవర్ ప్రైవేట్ లిమిటెడ్, డి.నెం.40-1-21/3, 4వ అంతస్తు, సూర్య టవర్స్, ఎమ్.జి.రోడ్, విజయవాడ-520010.

(CD 2) శ్రీ వెంకట రామారావు అవ్వ, డైరెక్టర్ / హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డోర్ నెం. 40-6-3, ఫ్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

(CD 3) శ్రీ ఎ.ఉదయ భాస్కరరావు, చైర్మన్ /డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-40, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 4) శ్రీ ఎ.సీతారామారావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 6-3-680/ఎ/బి, ఠాకూర్ మాన్షన్ లేన్, సోమాజిగూడ సర్కిల్ దగ్గర, పంజాగుట్ట, హైదరాబాద్-500082.

(CD 5) శ్రీ ఎవిఎస్ఎన్ రావు, డైరెక్టర్ /హామీదారు, తండ్రి లేటు ఎ.వెంకటప్పారావు, డి.నెం. 23-35-39, ఎఎస్‌రావు వీధి, ఎస్‌బిఐ లక్ష్మీనగర్, విజయవాడ-520011.

(CD 6) మెసర్స్ అగ్రి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, డోర్ నెం. 40-6-3, ఫ్లాట్ నెం.6, నిమ్మగడ్డ సోమశంకర రావు వీధి, పాత రెవెన్యూ కాలనీ, లబ్బీపేట, విజయవాడ-520010.

3. రూ॥ 8,74,83,694.71 పైసలు (తేది. 04-01-2016 వరకు లెక్కించబడిన వడ్డీ మరియు ఖర్చులు) తేది.04-01-2016 నాటికి రికవరీ ప్రొసీడింగ్స్‌లో భవిష్య వడ్డీ, ఖర్చులు మొదలైనవి.

4. సర్టిఫికెట్ డెటార్స్‌కు చెందిన షెడ్యూలు ఆస్తులు, క్రింది తెలిపిన సర్వీస్ ప్రొవైడర్ ఏర్పరిచిన వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం అమ్మకంచే రికవరీ సర్టిఫికెట్ సంతృప్తి మేరకు విక్రయించుటకు నిర్ణయించడమైనది. వేలం తేది, బిడ్‌ఫామ్ దాఖలు చేయు ఆఖరితేది, రిజర్వుధర, బయానా, బిడ్ పెంపు మొత్తం వేలం సమయం ప్రతి ఐటమ్/షెడ్యూలు దిగువ సూచించడమైనది.

బిడ్ సమర్పించుటకు ఆఖరి తేది. 23-07-2024, సా॥ 4.00 గం॥ల వరకు, వేలం తేది. 25-07-2024

షెడ్యూలు & ఐటమ్ నెం.	ఆస్తి యొక్క విస్తీర్ణం	రిజర్వు ధర (రూ॥లలో)	ధరావత్తు (రూ॥లలో)	బిడ్ పెంపుదల మొత్తం	వేలం సమయం*
షెడ్యూలు-బి యొక్క ఐటమ్ నెం.లు1 & 2	ఇండస్ట్రియల్ భవనంతో ఎకరా 9.94 సెంట్ల ఖాళీ స్థలం	5,30,00,000/-	53,00,000/-	1,00,000/-	ఉ॥11.00 నుండి మ॥12.00 గం॥ ల వరకు

* ఇ-వేలం సమయం : ప్రతిసారి 5 నిముషాలు ఆటో ఎక్స్‌టెన్షన్ విధానంలో పొడిగించబడుతుంది. అనగా ఇ-వేలం సమయం ముగిసేముందు బిడ్ వేసినట్లయితే, వేలం సమయం 5 నిముషాలు పొడిగించబడుతుంది.

5. సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం నందు పాల్గొనవలసిందిగా ప్రజలను ఆహ్వానించడమైనది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు : మెసర్స్ సి1 ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, సంప్రదించవలసిన వ్యక్తి : శ్రీ ధరణికృష్ణ, సంప్రదించవలసిన నెం. 9948182222, ఇ-మెయిల్ ఐడి : andhra@c1india.com

6. ఆసక్తి గల బిడ్డర్లు / పాల్గొనువారు ఇ-వేలం అమ్మకానికి సంబంధించిన నియమ నిబంధనలు, పూర్తి వివరాలు కొరకు వెబ్‌సైట్ https://www.bankeauctions.com ద్వారా పరిశీలించవలసినదిగాను మరియు బిడ్‌ఫారంలు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలం నందు పాల్గొనుటకు అవసరమైన ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్, యూజర్ ఐడి, పాస్‌వర్డ్ సహాయం, విధానం, ఆన్‌లైన్ శిక్షణ కొరకు సర్వీస్ ప్రొవైడర్‌ను సంప్రదించవలసినదిగా సలహా సూచించడమైనది.

7. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గలవారు బయాన మొత్తమును RTGS/NEFT/Funds బదిలీ విధానం ద్వారా అకౌంట్ నెం. 172911980050000, అకౌంట్ పేరు : INWARD RTGS, బ్యాంక్ & బ్రాంచ్ : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ బ్రాంచ్, IFSC కోడ్ UBIN0817295 అకౌంట్‌నకు జమ అగునట్లు చెల్లించి, మరియు పైన పట్టికలో తెలిపిన ఆఖరు తేదీ లేదా అలోగా అవసరమైన వివరాలతో అనగా బయాన డిపాజిట్ రుజువు, పాన్ కార్డు, చిరునామా & ఐడి రుజువులను బిడ్ ఫారంలతో దాఖలు చేయాలి మరియు భర్తీ చేసిన బిడ్ ఫారం హార్డ్ కాపీని పై డాక్యుమెంట్ల స్వయం ధృవీకృత కాపీలను జతపరచి క్రింది సంతకం దారునికి 24-07-2024 సా॥ 04.00 లకు లేదా అలోగా చేరునట్లు రిజిస్టర్డు పోస్టు / స్పీడు పోస్టు/ కొరియర్ ద్వారా పంపవలెను. పోస్టల్ జాప్యములు పరిశీలించబడవు.

8. వేలంలో పాల్గొనుటకు ఆసక్తిగలవారు ఏదేని విచారణలు, షెడ్యూలు ఆస్తి తనిఖీ, టైటిల్ డీడ్స్ మరియు తాజాఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్ కాపీలను పరిశీలించటం వేలం వివరాలు తెలుసుకొనుటకు శ్రీ సరోజ్‌కుమార్ మహంతి, ఏజియమ్ (మొబైల్ నెం. 7069233666, ల్యాండ్ లైన్ 08919518082) ఇ-మెయిల్ ఐడి : ubin0817295@unionbankofindia.bank వారిని సంప్రదించవలసినదిగా కోరడమైనది. బ్యాంక్ యొక్క బ్రాంచ్ హెడ్ / అధీకృత అధికారి ఆస్తి మరియు సంబంధిత టైటిల్ డీడ్ పత్రాలను నిజయువంతమైన బిడ్డరుకు అందజేస్తారు.

ఆస్తి వివరములు : షెడ్యూలు-బి : ఐటమ్ నెం.1 : పశ్చిమ గోదావరి జిల్లా, కామవరపుకోట గ్రామం మరియు మండలం, ఆర్.యస్ నెం. 38/1లో మొత్తం 9.94 సెంట్లలో ఉత్తరం వైపున ఎకరా 6.00 సెంట్ల ఆస్తి డిఫెండెంట్ నెం.1కు చెందినది. రిజిస్టర్డు క్రయదస్తావేజు నెం. 1652/2001, తేది. 04-12-2001, ఎస్ఆర్ఓ కామవరపుకోట, పశ్చిమ గోదావరి జిల్లా. హద్దులు : తూర్పు : రోడ్ మార్జిన్, దక్షిణం : కందిమల్ల సూర్యకృష్ణారావు గారి యొక్క భూమి, పడమర : గవర్నమెంట్ గయ్యాలు భూమి, ఉత్తరం : కొమ్మారెడ్డి రామనాథం భూమి. ఐటమ్ నెం.2 : పశ్చిమ గోదావరి జిల్లా, కామవరపుకోట గ్రామం మరియు మండలం, ఆర్.యస్ నెం. 38/1లో మొత్తం 9.94 సెంట్లలో దక్షిణం వైపున ఎకరా 3.94 సెంట్ల ఆస్తి డిఫెండెంట్ నెం.1కు చెందినది. రిజిస్టర్డు క్రయదస్తావేజు నెం. 1653/2001, తేది. 04-12-2001, ఎస్ఆర్ఓ కామవరపుకోట, పశ్చిమ గోదావరి జిల్లా. హద్దులు : తూర్పు : రోడ్ మార్జిన్, దక్షిణం : అల్లెల ట్యాంక్ & పుయ్యూరు వెంకటరామయ్య భూమి, పడమర : గవర్నమెంట్ గయ్యాలు భూమి, ఉత్తరం : డి 42 కొనుగోలు చేసిన భూమి.

(నేను స్వయంగా మరియు ఈ ట్రిబ్యునల్ ముద్రికతో విశాఖపట్నం వద్ద 4 జూన్, 2024న జారీచేయడమైనది.)

(బి.ఎస్.ఎస్.వి.ఎస్.కె.జంగ్రాజు)
రికవరి ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం